# ఎక్కడికెళ్తే అక్కడివారే

దిక్సూచి

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org



విహారంలో రాష్ట్రాలు దాటుతుంటారు.. దేశాలు దాటిపోతుంటారు.. ఎక్కడికి వెళ్లినా ప్రధానంగా ఎదురయ్యే సమస్య భాష. మన భాష వాళ్లకు అర్థం కాదు. వాళ్ల భాష మనకు రాదు. ఇలాంటప్పుడే సాయపడుతుంది డ్రాప్స్ (Drops) యాప్. కొరియన్, జపనీస్, ఇంగ్లిష్, హిందీ, ఇటాలియన్, రష్యన్, హంగేరియన్ ఇలా 32 భాషల పదజాలం ఈ అప్లికేషన్‌లో పొందిపరిచారు. ఆయా దేశాల్లో ఎక్కువగా ఉపయోగించే మాటలు, ప్రధాన వస్తువులు, అవసరాలకు ఉపయోగించే పదాలను డ్రాప్స్ ద్వారా తెలుసుకోవచ్చు. ఆహార పదార్థాల పేర్లు, జంతువుల పేర్లు కనుక్కోవచ్చు. ఒక్కో భాషకు సంబంధించి దాదాపు 1,700 పదాలు డ్రాప్స్ సహాయంతో నేర్చుకోవచ్చు. వాటిని ఎంచక్కా పలకవచ్చు. ఎక్కడికి వెళ్లినా.. అక్కడివారి మెప్పు పొందవచ్చు కూడా!